## కేసీఆర్ మరోసారి సీఎం కావాలంటూ..

- పాలెం గ్రామస్తుల పాదయాత్ర



పాదయాత్రగా వెళ్తున్న పాలెం గ్రామస్తులు

కొత్తకోట,నవంబర్ 20: కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రి కావాలని, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందాలంటూ మండలంలోని పాలెం గ్రామస్తులు సోమవారం కురుమూర్తి ఆలయం వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మోహన్‌కుమార్, రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలు, రైతు సంక్షేమం కోసం పాటు పడుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలంటూ సుమారు 200 మందితో పాదయాత్ర నిర్వహించినట్లు తెలిపారు. పాదయాత్ర చేస్తున్న వారికి జెడ్పీవైస్ చైర్మన్, సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి,ఉమ్మడి జిల్లాల అధికార ప్రతినిధి ప్రశాంత్,శ్రీనుజీ, వెంకటేశ్వర్‌రెడ్డి, గోపాల్‌నాయక్, పద్మనెహ్రూలు కొత్తకోటలో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో సర్పంచ్ రాధమ్మ, వెంకటన్నగౌడ్, రాజు, మైబు,నాగేశ్వర్‌రెడ్డి,వెంకటన్నగౌడ్, బాలయ్య, కృపాకర్, అలీం తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

- ఎమ్మెల్యే ఆల సతీమణి మంజుల



డోకూరులో ప్రచారం చేస్తున్న ఆల మంజుల

దేవరకద్ర , నవంబర్ 20: ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి చేసిన అభివద్ధిని చూసి మరోసారి ఆశీర్వదించి కారుగుర్తుకు ఓటు వేయాలని ఎమ్మెల్యే సతీమణి ఆల మంజుల అన్నారు. సోమవారం మండలంలోని డోకూర్,కౌకుంట్ల మండలం ఇస్రంపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఇంటింటికీ తిరిగి ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ కారుగుర్తుకు ఓటు వేసి ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. దేశంలో ఏరాష్ట్రంలో లేని సంక్షేమపథకాలు తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. ఎప్పుడూ గ్రామానికి రాని కాంగ్రెస్ వారు మోసం చేసేందుకే వస్తున్నారని ప్రజలు వారి మాటలు నమ్మరాదన్నారు. కార్యక్రమంలో సహకహార సంఘం అధ్యక్షుడు డోకూర్ నరేందర్ రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ నాయకుల ముమ్మర ప్రచారం

దేవరకద్ర మండలంలోని పెద్దరాజమూర్ గ్రామంలో నాగరం సహకార సంఘం అధ్యక్షుడు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం ముమ్మరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయన సీఎం కేసీఆర్ సహకరంతో ఎమ్మెల్యే ఆల గ్రామాల్లో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. మరోసారి బీ ఆర్ ఎస్ అధికారంలోకి వస్తే గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందుతాయన్నారు. ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కా ర్యక్రమంలో నాయకులు అంజిల్ రెడ్డి, మొగిలయ్య, బాలరాజు, మైబు, చక్రపాణి, శ్రీనివాస్ గౌడ్ తదితరులు ఉన్నారు.

### భూత్పూర్‌లో..

భూత్పూర్, నవంబర్20: మండలంలోని గ్రామాలతో పాటు. మున్సిపాలిటీలోఅన్ని వార్డుల్లో బీఆర్ఎస్ నాయకులు ముమ్మర ప్రచారం నిర్వహించారు. కరివెన గ్రామంలో సింగిల్‌విండో చైర్మన్ కదిరె అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. కార్యక్రమంలో ముడా డైరెక్టర్లు సత్తూర్ చంద్రశేఖర్‌గౌడ్, సాయిలు, కో ఆప్షన్ సభ్యుడు అజీజ్, జాకీర్, పట్టణాధ్యక్షులు సురేష్‌గౌడ్, బాలస్వామి, బీఆర్ఎస్ నాయకులు నర్సింహ్మారెడ్డి, గోపాల్‌రెడ్డి, మాధవరెడ్డి, బాలేమియ్య, మల్లయ్య, ఆగిరి సత్యం, దామోదర్, గుంత తిరుపతి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

### మూసాపేటలో..

మూసాపేట, నవంబర్ 20 : మండలంలోని జానంపేట గ్రామంలో సోమవారం పోల్కంపల్లి సింగిల్‌విండో చైర్మన్ బండా వెంకటేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారంచేశారు. అలాగే మండల కేంద్రంతో పాటు నిజాలాపూర్, వేముల, నందిపేట, కొమిరెడ్డిపల్లి, సంకలమద్ది, తుంకినిపూర్, అచ్చాయిపల్లి, పోల్కంపల్లి, చక్రాపూర్ తదితర గ్రామాల్లో ఎమ్మెలే ఆల వెంటేశ్వర్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం చేశారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గౌడ్ల అభివృద్ధికి పెద్దపీట

- బీఆర్ఎస్ ప్రభుత్వంలో గౌడలకు సముచిత స్థానం
- ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి



గౌడ సంఘం ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

కొత్తకోట, నవంబర్ 20: గౌడకులస్తుల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్ద పీట వేసిందని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని బీపీ ఆర్ గార్డెన్‌లో నియోజకవర్గ గౌడ కులస్తుల ఆత్మీయ సమ్మేళనానికి ఎమ్మెల్యేతో పాటు బీఆర్ఎస్ నాయకుడు ప్రదీప్‌కుమార్‌గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మా ట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో గౌడ కులస్తులకు సమూచిత స్థానం లేదని, ఎదుటి వ్యక్తిని కించపరిచే దొరణి కాంగ్రెస్ నేతల స్వభామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కల్లు గీత కార్మికులకు చేయూతనిచ్చిందని, గౌడ కులస్తులకు నామినెట్ పదవులతో పాటు మరెన్నో పదవులిచ్చి సమూచిత స్థానం కల్పించిందన్నారు. కర్నాటకలో ఆరు నెలలకే కాంగ్రెస్ ప్రభుత్వం వెలికిలపడిందని, మనం కాంగ్రెస్‌కు ఓటేస్తే ఇక్కడి రైతాంగం చీకట్లోకి వెళ్తారన్నారు. కరోనా సంక్షోభంలో కూడా సంక్షేమ పథకాలను ఆపలేదని, అలాంటి ప్రభుత్వానికి గౌడ సోదరులు అండగా నిలువాలన్నారు. వ్యక్తిత్వం లేని వ్యక్తులకు ఓటేస్తే మన పాపం కొనితెచ్చుకున్నట్లే అవుతుందన్నారు. అంతకు ముందు ప్రదీప్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ గౌడ కులస్తుకు జీఎంఆర్ కించ పరిచే దొరణిలో మాట్లాడారని అలాంటి వ్యక్తిని ప్రజల మధ్య ఉండనివ్వకూడదన్నారు. అనంతరం గౌడ కులస్తులచే కేసీఆర్ ప్రభుత్వానికి, ఎమ్మెల్యే ఆలన్నకు అండగా ఉండాలని కారు గుర్తు కు ఓటు వేయాలని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరంసీసీకుంట మండలం ఉంద్యాల గ్రామానికి చెందిన 50 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రదీప్‌కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అలాగే దేవరకద్ర మం డలం నార్లోనికుంట గ్రామానికి చెందిన 50 మంది కాం గ్రెస్ నేతలు ఎమ్మెల్యే సమక్షంలో ఈఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్, మున్సిపల్ చైర్మన్ బస్వరాజుగౌడ్, ఎంపీపీ గుంతమౌనిక, సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, శ్రీనుజీ, వెంకటేశ్వర్‌రెడ్డి,శ్రీనివాస్‌గౌడ్, రాఘువేందర్ గౌడ్, నర్సింహాగౌడ్, తిరుపతయ్యగౌడ్, భాగ్యమ్మ, శేఖర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



నర్సింగాపురంలో ఎమ్మెల్యే ఆల సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన టీడీపీ నాయకులు

### అగ్రగామిగా నిలిపిన సీఎం కేసీఆర్

దేశంలోనే ఎక్కడ లేని సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలో అమలు చేస్తూ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపింది ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. సోమవారం రాత్రి పట్టణంలోని 13,14,15,11,6,7,8 వార్డుల్లో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోలోని బీమా పథకం పేద ప్రజలకు వరమని, సౌభాగ్యలక్ష్మి, పేదలకు సన్నబియ్యం పంపిణీ చేయునుందన్నా రు. పట్టణానికి రూ.50 కోట్ల నిధులు తెచ్చి అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత తెలంగాణ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సుకేశిని, సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, మాజీ జెడ్పీటీసీ విశ్వేశ్వర్, కౌన్సిలర్లు పద్మ, రామ్మోహన్‌రెడ్డి, అయ్యన్న, సంధ్య, నాగన్నసాగర్, తిరుపతయ్య, రవీందర్‌రెడ్డి, యాదగిరియాదవ్, రాజుయాదవ్, బాలకృష్ణారెడ్డి, ఖాజమైనుద్దీన్, వసీం ఖాన్, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌లో చేరిక

మదనాపురం, నవంబర్ 20 : మండలంలోని నర్సింగాపురం గ్రామంలో సోమవారం ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సమక్షంలో చిన్నచింతకుంట మండలం అల్లీపురం గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు రామూర్తి, మాసన్న, గొల్లరాజు, గోవర్ధన్, కురుమన్న, వెంకటన్న తదితరులు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే ఆల వెంకట్వేర్‌రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీలకు చెందిన వారు బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు.

# వైభవంగా కురుమూర్తిస్వామి బ్రహ్మోత్సవాలు

- దర్శనం కోసం బారులు దీరిన భక్తులు

దేవరకద్ర రూరల్,(చిన్నచింతకుంట) నవంబర్ 20: చిన్న చింతకుంట మండలం అమ్మాపూర్ గ్రామ సమీపంలో సప్త గిరులపై ఉన్న కాంచన గుహలో కొలువు దీరిన వేంకటేశ్వరసావమి ప్రతిరూపమైన కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. సోమవారం ఉదయం ఆలయ అర్చకులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు, మొక్కులు ఉన్నవారు తలనీలాలు సమర్పించి, కోనేరులో పుణ్యస్నానాలు ఆచరించారు. కొంత మంది గండజ్యోతిని తలపై పెట్టుకుని కొండకు చేరుకుని స్వామికి మొక్కులు తీర్చుకున్నారు. కురుమూర్తి రాయ గోవిందా గోవిందా... అంటూ భక్తులు స్వామి వారిని దర్శించుకుని పునీతులయ్యారు. గోవిందుని నామస్మరణలతో సప్తగిరులు మారుమోగాయి. దుకాణాలలో ఆటవస్తువులు, మిఠాయిలు, దేవుడి పటాలు కొనుగోలు చేస్తూ జాతరలో భక్తులు సందడి చేశారు. ఆలయ సిబ్బంది భక్తుల దర్శన సమయంలో రద్దీ ఏర్పడకుండా విడతల వారిగా పంపించే ఏర్పాట్లు చేశారు. స్వామి వారి పాదులకు దర్శించుకుని తలపై తాకించుకుని తన్మయత్వం చెందారు. స్వామి వారికి నేవేద్యాలు తయారు చేసి, దాసంగాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కొంత మంది గండజ్యోతిని తలపై పెట్టుకుని కొండకు చేరుకుని స్వామికి మొక్కులు తీర్చుకున్నారు.



ఆలయ ప్రాంగణంలో భక్తుల సందడి



స్వామివారి మూలవిరాట్